05-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - ఈ అనంతమైన నాటకంలో ఆత్మలైన మీకు ఎవరి పాత్ర వారికి లభించింది. ఇప్పుడు మీరు ఈ శరీరమనే వస్త్రాన్ని వదిలి ఇంటికి వెళ్లి, మళ్లీ నూతన రాజ్యములోకి రావాలి "

ప్రశ్న :- తండ్రి ఏ కార్యమైనా ప్రేరణతో చెయ్యరు, వారు అవతరిస్తారు. ఇది దేని వలన ఋజువు అవుతుంది ?

జవాబు :- తండ్రిని చేసి చేయించేవారని అంటారు. ప్రేరణ అనగా ఆలోచన(విచారం). ప్రేరణ ద్వారా ఏ నూతన ప్రపంచమూ స్థాపన జరగదు. తండ్రి పిల్లల ద్వారా స్థాపన చేయిస్తారు. కర్మేంద్రియాలు లేకుండా ఏ పనీ చేయించలేరు. కనుక వారు శరీరాన్ని ఆధారంగా తీసుకోవలసి వస్తుంది.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. 21 జన్మల శ్రేష్ఠ పదవికి అధికారులుగా అయ్యేందుకు ఆసురీ మతాలన్నీ వదిలి ఒక్క ఈశ్వరీయ మతమునే అనుసరించాలి. సంపూర్ణ నిర్వికారులుగా అవ్వాలి.
2. ఈ పాత శరీరంలో ఉంటూ తండ్రి ఇచ్చే శిక్షణలను ధారణ చేసి దేవతలుగా అవ్వాలి. ఇది చాలా విలువైన జీవితం, ఇందులో విలువైనవారిగా తయారవ్వాలి.

వరదానము :- " సర్వ సంబంధాల సహయోగాన్ని అనుభవం చేయడం ద్వారా నిరంతర యోగులుగా, సహజ యోగులుగా అవ్వండి."

ప్రతి సమయంలో తండ్రి నుండి భిన్న-భిన్న సంబంధాల సహయోగాన్ని తీసుకోవడం అనగా అనుభవం చేయడమే సహజయోగము. ఎటువంటి సమయంలోనైనా సంబంధాన్ని నిభాయించేందుకు బంధింపబడి ఉన్నారు. మొత్తం కల్పంలో సర్వ అనుభవాల గని ప్రాప్తి అవుతుంది. అందువలన సదా సర్వ సంబంధాల సహయోగం తీసుకోండి, నిరంతర యోగులుగా, సహజ యోగులుగా అవ్వండి. ఎందుకంటే ఎవరైతే సర్వ సంబంధాల అనుభూతి లేక ప్రాప్తులలో మగ్నమై ఉంటారో వారు పాత ప్రపంచ వాతావరణం నుండి సహజంగా అతీతమైపోతారు.




స్లోగన్ :- " సర్వ శక్తులతో సంపన్నంగా ఉండుటే బ్రాహ్మణ స్వరూపం యొక్క విశేషత. "

-: ఓంశాంతి :-